క్లుప్తంగా

కొత్త పింఛన్ల పంపిణీ

బుట్టాయగూడెం: మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కారం శాంతి, జెడ్పీటీసీ మొడియం రామతులసి, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కేటాయింపునకు కృషి

పోలవరం రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేస్తానని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. ఆయన తహసీల్దార్ బి.సుమతితో కలిసి కన్నాపురం అడ్డ రోడ్డు సమీపంలోని ఇళ్ల స్థలాలకు సేకరించే భూములను పరిశీలించారు. రెండు ప్రదేశాల్లో ప్రభుత్వ భూమితో పాటు మరికొంత భూమిని సేకరించేందుకు అనువుగా ఉన్న భూములను పరిశీలించి చర్చించారు. వీరి వెంట ప్రగడపల్లి ఎంపీటీసీ దాపర్తి మోహన్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ కాజా రమేష్ ఉన్నారు.

అటవీ సంరక్షణ చట్టం సవరణను వ్యతిరేకించాలి

బుట్టాయగూడెం: ఆదివాసీలను అడవి నుంచి గెంటివేసి పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ దేశ అటవీ సంపదను కార్పొరేటర్లకు కట్టబెట్టడానికి పాలకులు తీసుకువస్తున్న అటవీ సంరక్షణ చట్ట సవరణలను వ్యతిరేకించాలని పీడీఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో చట్ట సవరణను వ్యతిరేకిస్తూ జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆ జిల్లా కార్యదర్శి ఎస్. మోహన్ మాట్లాడుతూ గిరిజనులు తరతరాలుగా అడవుల్లోనే అక్కడున్న జీవజాతులతో కలిసిపోయి జీవనం సాగిస్తున్నారని అన్నారు. అయితే ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్ట సవరణ చేయడం వల్ల గిరిజనులకు అన్యాయం జరుగుతుందని, దీనిని ప్రతీ ఒక్కరూ ఖండించాలని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు మధు, రవి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడిగా బుచ్చిరాజు

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడిగా నిమ్మలగూడెం సర్పంచ్ బన్నే బుచ్చిరాజు ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన సర్పంచ్‌ల సమావేశంలో బన్నే బుచ్చిరాజుతో పాటు ఉపాధ్యక్షుడిగా మంగయ్యపాలెం సర్పంచ్ మాల్చి వెంకన్నబాబురెడ్డి, కార్యదర్శిగా కుంజా దుర్గమ్మ, ఉప కార్యదర్శిగా పెడకం విజయలక్ష్మి, కోశాధికారిగా మడకం రామలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

కొయ్యలగూడెం: గవరవరం గ్రామానికి చెందిన తప్పెట్ల శ్రీనివాస్ అనే వ్యక్తి కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతనికి తలకు సంబంధించి ఆపరేషన్ చేయడానికి సుమారు రూ.3 లక్షలు అవుతుందని వైద్యులు పేర్కొన్నారు అతని ఆర్థిక పరిస్థితి విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఈదా విల్సన్ బాబు రూ.10 వేల చెక్కును శనివారం బాధితుడి నివాసానికి పంపించారు. లెక్చరర్ కడియపు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ సీమకుర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవాలు

కొయ్యలగూడెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి మాట్లాడుతూ ప్రజారోగ్య స్థాయిని మెరుగుపరిచి, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అని అన్నారు. 2018లో ప్రారంభించబడిన పోషణ అభియాన్ పథకం కింద ఏటా పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సూపర్‌వైజర్ నయోమి రాణి చెప్పారు. ఈ సందర్భంగా 30 మంది గర్భిణులకు సారె సమర్పించి సత్కరించారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్ చిరస్మరణీయుడు



పోలవరం : ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి, బుగ్గా మురళీకృష్ణ



కొయ్యలగూడెం : వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నసమారాధన నిర్వహిస్తున్న పార్టీ కార్యకర్తలు



లింగపాలెం : వైఎస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు



కామవరపుకోట : తడికలపూడిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రమేష్, తదితరులు



చింతలపూడి : ఏఎంసీ వద్ద వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ జానకిరెడ్డి

కొయ్యలగూడెం: సంక్షేమ ప్రదాత, మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొయ్యలగూడెం మండల వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శనివారం వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కొయ్యలగూడెం మెయిన్ సెంటర్ వైఎస్సార్ విగ్రహం వద్ద మారిశెట్టి శ్రీనివాస్, ఆటో డ్రైవర్ తొండరాజుల సౌజన్యంతో అన్న సమారాధన నిర్వహించారు. కన్నాపురం వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, కొయ్యలగూడెంలో ఎంపీపీ గంజిమాల రామారావు, టౌన్ కన్వీనర్ సంకుకొండ, అంకాలగూడెంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, సర్పంచ్ కడకట్ల గడ్డయ్య రాజవరంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, అనంతల సుబ్బారావు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

లింగపాలెం : ప్రతి పేదవాడి గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు అన్నారు లింగపాలెంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొఠారి మోహన్, ముడిచెర్లలో రావి కొండయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కలరాయనగూడెంలో సర్పంచ్ చలుగుళ్ల రవిబాబు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, పార్టీ ముఖ్యనేత మునుసూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

కామవరపుకోట: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. తడికలపూడిలో జెడ్పీటీసీ రమేష్, సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కొత్తూరులోని కామవరపుకోట సర్పంచ్ కరిపోతు అనూష, ఉపసర్పంచ్ మేడూరి రంగబాబు ఆధ్వర్యంలో, పెట్రోల్ బంకులలో సొసైటీ చైర్మన్ సాయిన కనకరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజన్నకు నివాళులు

చింతలపూడి : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ, మారుతీ నగర్, యర్రంపల్లిలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఎస్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి గుండెల్లో చెరగని ముద్ర

కుకునూరు: పేదల సంక్షేమానికి పాటుపడి, ప్రతి పేదవాడి గుండెల్లో వైఎస్సార్ సుస్థిరస్థానం సంపాదించారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచర్లపాటి నరసింహారాజు పేర్కొన్నారు. శనివారం దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుక్కునూరు ప్రధాన సెంటర్‌లో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతుల ఆరాధ్యం

టి.నరసాపురం: మహానేత దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించి వారి పాలిట ఆరాధ్య దైవ్యంగా నిలిచారని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. టి.నరసాపురం మెయిన్ రోడ్డులోని శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. బందంచర్లలో పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి మధు ఆధ్వర్యంలో స్థానికులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.

వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం

వేలేరుపాడు: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఎర్రబోరు, భూదేవిపేట గ్రామాల్లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ గుజ్జారామలక్ష్మి, ఎంపీపీ దేవి, వైస్ ఎంపీపీ కేసగాని వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహానేత చిరస్మరణీయుడు

ద్వారకాతిరుమల: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు అన్నారు. ద్వారకాతిరుమలలో జరిగిన కార్యక్రమాల్లో వైఎస్సార్ విగ్రహానికి రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ కుంటం స్వర్ణలత, యిమ్మడి నాగు, తదితరులతో కలసి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

పోలవరం రూరల్: మండలంలో వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పోలవరం, గూటాలలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించి, పోలవరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉపసర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చల్లావారిగూడెం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదల అభివృద్ధికి వైఎస్సార్ ఎనలేని కృషి

బుట్టాయగూడెం: పేదల అభివృద్ధికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎనలేని కృషి చేశారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బాలరాజు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ మరణించి 14 ఏళ్లు గడుస్తున్నా నేటికీ ప్రతి ఒక్కరూ దేవుడిలా కొలుచుకుంటున్నారని అన్నారు. అచ్చియ్యపాలెం, కండ్రికగూడెం, ఎన్ఆర్‌పాలెం గ్రామాల్లో పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ బాజీ ఆధ్వర్యంలో, బుట్టాయగూడెంలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు తాళ్లూరి ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



బుట్టాయగూడెం : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, కోఆప్షన్ మెంబర్ షేక్ సయ్యద్ బాజీ, కారం వెంకటరమణ, ఎస్ఎస్‌వీ వెంకటరావు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌ను మరువలేం

జంగారెడ్డిగూడెం: పేదల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని మరవలేమని చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెంలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజును రైతుల దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 104, 108 వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వైఎస్సార్ వైఎస్సార్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయాన్ని పండుగగా మార్చిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. తొలుత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గంగానమ్మ గుడి వద్ద ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి, లక్ష్మీనారాయణ థియేటర్, ఎస్సీ పేటలో సీఎస్ఐ స్కూల్, పాత బస్టాండ్ వద్ద, పాత డీఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పడమటి గిరిబాబు గౌడ్, పీపీఎస్ చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, ముప్పిడి అంజి తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం : వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా, పార్టీ శ్రేణులు



కుక్కునూరు : వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



టి.నరసాపురం : మెయిన్ రోడ్డులో వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న సూరిబాబు, నాయకులు



వేలేరుపాడు : భూదేవిపేటలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నేతలు



ద్వారకాతిరుమల : వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న చెలికాని రాజబాబు, పార్టీ శ్రేణులు



జంగారెడ్డిగూడెం రూరల్ : శ్రీనివాసపురంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఖబడ్దార్ లోకేశ్..

- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు
- వైఎస్సార్ సీపీ శ్రేణుల హెచ్చరిక

బుట్టాయగూడెం: ఖబడ్దార్ లోకేశ్.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు అంటూ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ తీవ్రంగా హెచ్చరించారు. శనివారం సాయంత్రం ఎంపీపీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు భూసేకరణలో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ చేయిద్దామా అందుకు సిద్ధమేనా అంటూ ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం సమయంలో సుమారు 4,500 ఎకరాల వరకూ సేకరించారని అన్నారు. ఆ సమయంలో భూసేకరణలో కోట్లు గడించినవారు నీ చుట్టే తిరుగుతున్నారని అన్నారు. అలాగే ఇసుక మాఫియాకు సంబంధించిన వారు కూడా నీ చుట్టే ఉన్నారన్నారు. అసలు సిసలైన మాఫియానందరినీ నీ చుట్టూ పెట్టుకుని గిరిజన ఎమ్మెల్యే తెల్లం బాలరాజుపై అసత్య ఆరోపణలు చేస్తే నాలుక చీరుస్తామంటూ ధ్వజమెత్తారు. అత్యంత ప్రజాదరణతో నాలుగుసార్లు పోలవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాలరాజు గెలుపొందారని అన్నారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవకుండా దొడ్డిదారిన తండ్రిని అడ్డుపెట్టుకుని పదవి పొందిన నువ్వు బాలరాజు గురించి మాట్లాడతావా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే బాలరాజును విమర్శించాలని చూస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం నారా లోకేశ్ దిష్టిబొమ్మను ఊరేగించి సంత మార్కెట్ వద్ద దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, సయ్యద్ బాజీ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు తాళ్ళూరి ప్రసాద్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నారా లోకేశ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు రక్తపరీక్షలు

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.ఎన్.ప్రసాద్ బాబు గారి అధ్యక్షతన రెడ్‌రిబ్బన్ క్లబ్, జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎం యు.రాజేశ్వరి, ఆశా వర్కర్ ఎమ్. గంగారత్నం విద్యార్థులకు బ్లడ్ పర్సంటేజ్, ఎత్తు, బరువులను పరీక్షించారు.

279 మందికి వైద్య సేవలు

జంగారెడ్డిగూడెం: మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా రక్తనిధి చైర్మన్ అయినాల రమణ మూర్తి ఆధ్వర్యంలో శనివారం స్థానిక 29వ వార్డు బాలాజీ నగర్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి ప్రారంభించారు. ఏలూరు శంకర నేత్ర చికిత్సాలయం, గుడ్ సమరిటన్ హాస్పిటల్స్ వైద్యులు 279 మందికి వైద్యసేవలు అందించారు.





మోసగాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండండి

చింతలపూడి : సమాజంలో మోసగాళ్ల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం మంచి, చెడుల స్పర్శ సోదరభావం, దేశ భక్తి అంశాలపై అవగాహన కలిగించారు. అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని, సెల్‌ఫోన్‌లు అవసరానికి మాత్రమే ఉపయోగించాలని అన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా టచ్ చేయాలని చూస్తే తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని తెలియచేయాలని లేదా 1098, 100 నంబర్లకు ఫోన్ చేసి తెలియ చేయాలని చెప్పారు. ఐసీడీఎస్ పీఓ మాధవి, న్యాయవాదులు పాల్గొన్నారు.

కార్మికులకు అవగాహన

కార్మిక చట్టాలపై అసంఘటిత కార్మికులకు జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు అవగాహన కల్పించారు. స్థానిక కోర్టు ఆవరణలో అసంఘటిత కార్మికులకు అమలవుతున్న పథకాలు, ఈ శ్రమ కార్డులను గురించి వివరించారు. ఈ శ్రమ పథకంలో చేరడానికి 16 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలవారు అర్హులన్నారు. ఈ కార్డ్ కొరకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను సంప్రదించాలని చెప్పారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పోలవరం డివిజన్
9951602915 (పోలవరం)
9505508399 (చింతలపూడి)
Office mail : tpgadvt@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్

కమర్షియల్ స్థలం అమ్మకం
తాడేపల్లి గూడెం, రైల్వే స్టేషన్ రోడ్డుకి ఆనుకొని, రిలయన్స్ డిజిటల్ ఎదురుగా 40 అ॥ల రోడ్డు ఫేసింగ్ గల 1205 చ॥గ॥ల కమర్షియల్ స్థలము యొక్క కనీసపు ధర రూ.9,73,00,000/- గా నిర్ణయించబడి, వేలము నందు అమ్మబడును.
98496 36969

Real Estate

BUILDING FOR SALE
- పవర్‌పేట స్టేషన్ రోడ్ కో-ఆపరేటివ్ హౌస్ మార్ట్‌గేజ్ ప్రక్కన 200 చ.గ.స్థలం బిల్డింగ్ అమ్మకమునకు అన్నివసతులతో కలదు. సంప్ర॥ 94927 01281, 73963 88682. [P-1167780]
- ఏలూరు RR పేట త్రినాథ్ ఫ్యాషన్ ఎదురుగా మెయిన్ రోడ్డుకు దగ్గర వాసావారివీధిలో 130 చ॥గ॥ వెస్ట్‌ఫేస్, G+4 కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ధర : 1.5 Cr. ఫోన్ : 94901 72062 [V-2098]
- ఏలూరు, ధర్మజపు వీధి, వల్లపు వీధిలోని నిమ్మలవారి సందులో పడమర ఫేసింగ్‌తో 2 అంతస్థుల బిల్డింగ్, 80 గజాలు అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. 9247580488 [G-7601]

PLOT FOR SALE
- జంగారెడ్డిగూడెం టౌన్ మధ్యలో ఏలూరు రోడ్ RDO ఆఫీస్ సమీపంలో 2000 చ.గ. భూమి అమ్మకానికి కలదు. స్కూల్, హాస్పటల్, హోటల్‌కు అనువైనది. నో బ్రోకర్స్. సం॥94939 89284. [P-772802]

FLAT FOR SALE
- తణుకు బైపాస్‌రోడ్ శ్రీరామచంద్ర అపార్ట్ మెంట్‌లో 3 బెడ్ రూమ్ & 2 బెడ్ రూమ్ ఫ్లాట్స్ అమ్మకము కలవు. సంప్ర: 95812 33533 [P-1210782]
- ఏలూరు కొత్తపేట సబ్బవరపువారి వీధిలో శ్రీ హరిహర నిలయం న్యూ అపార్ట్‌మెంట్స్‌లో రెడీ టూ ఆక్యుపై ఈస్ట్ & వెస్ట్ ఫేస్ 3 BHK Flats 1438 Sft 42 Lakh అమ్మబడును. ఫోన్: 94901 72062 [V-2074]
- ఏలూరు శ్రీరామ్‌నగర్ 10వ రోడ్ భారత్ రెసిడెన్సీ స్టిల్ట్+ జి+, 3+లో 402 పడమర ఫేసింగ్ 3 BHK లగ్జరీ ఫ్లాటు, 1550SFT లో న్యూఫ్లాట్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకము. సంప్ర: 94412 34626 [P-1233401]

TO - LET
- సత్రంపాడు అంబికా గుడి దగ్గర టిప్‌టాప్స్ ఎదురుగా 600 చ॥గ॥ల రేకుల షెడ్డు, బోరు మోటార్, ట్రాన్స్‌ఫార్మర్‌తో సకల సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర: 9440425246 [P-1167773]

LEASE/ RENT
- 12000Sft Commercial Hospital Building for Rent in Eluru, Near Old Bus Stand, Contact Cell: 9848112379. [T-2031]
- భీమవరంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ పెట్టటానికి (రోడ్ ఫేసింగ్ 30 హెచ్ పి ఇండస్ట్రియల్ కరెంట్ సిమెంట్ రేకుల షెడ్డు గల) అనువైన 1000 గ॥ స్థలము అద్దెకు ఇవ్వబడును. 99123 44990. [P-60]

APARTMENT SALE
- ఏలూరు కొత్తపేట గిలకిలగేటు దగ్గర దాసరి ఎర్రయ్య గారి వీధిలో శ్రీ హరిహరనిలయం G+5 నెలకు లక్ష రూపాయల అద్దె వచ్చే న్యూ అపార్ట్‌మెంట్ అమ్మబడును. ఫోన్: 83330 85555 [V-2097]

Services

BUSINESS OFFER
- MLM / నెట్వర్క్ / డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీతో లైఫ్ సెటిల్‌మెంట్ కొరకు ఎదురుచూస్తున్న లీడర్స్‌కు స్వాగతం. వై.వి.రావు, 99591 87147. [M-1221604]
- ప్రతి వ్యాపారవేత్త ఎదుగుదలకు గొప్ప అవకాశం. మీ వ్యాపారాన్ని సులువుగా గుర్తింపు (బ్రాండ్) పొందడానికి అనుకూలమైన అతిపెద్ద ప్లాట్‌ఫారమ్ కొరకు ఇప్పుడే సంప్రదించండి: 8143614379. [H-788360]

Wanted

- Wanted Marketing Executives for ICICI BANK Full & Part time. Salary Rs:10,000 + Incentives. Contact : 80965 55399. [P- 779453]
- ఏలూరులో హోటల్‌లో పనిచేయుటకు క్యాషియర్స్,హెల్పర్స్ వంటవారు M/F కావలెను. భోజనం వసతి సదుపాయం కలదు. సం॥ 63025 44456, 94411 66829. [P- 772801]
- తణుకు ఐశ్యనగర్ శశికాలేజ్ వెనుక గోవర్ధన గ్రాండ్ అపార్ట్‌మెంట్ ఫస్ట్ ఫ్లోర్ తూ॥ఫే॥ ఫ్లాట్ 1050SFT కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకం. సెల్ :99513 43777. [P- 779454]
- కన్సల్టెన్సీ కాదు.VIPఇంట్లోపెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 9391753308. [HA-576]
- రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15-16వేలు, ఫోన్ : 9618802390, 9912611122 [H-788525]
- బిషలరి వాటర్ ఏజన్సీ భీమవరంలో పనిచేయుటకు TATA Ace లకి డ్రైవర్స్, కావలెను. భీమవరం సంప్రదించండి: 99482 31707. [P- 56]
- రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) విజయవాడ శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం + వసతి కలదు. జీ: 15-16వేలు. ✆ 8247500792, 8247500683.
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9848571888 [HA-569]
- అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. ఫ్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd ఫోన్ : 9866568882, 9963489661. [HA-537]

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.